101909

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోల్కొండ పత్రిక

సంపాదకులు: ఎస్. వరదారెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 5 | హైదరాబాద్ 5-1-63 శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు

సిక్కిం మహారాజకుమార్ ఆగమనం

న్యూఢిల్లీ, జన 4

సిక్కిం మహారాజకుమార్ నేడు ఢిల్లీ వచ్చారు. నేడాయన విదేశాంగ వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె.ఎల్. మెహతాతో చర్చించారు. రేపు కూడా ఆయన అధికారులతో చర్చలు కొనసాగిస్తారు.

ఖమ్మంలో కలరా: 6 గురి మరణం

ఖమ్మం, జనవరి 4

ఖమ్మంలోని పరిసర గ్రామాలందు కలరా వ్యాధి సోకి [illegible] ఇప్పటికి కలరావల్ల యీ ప్రాంతాల్లో 6 గురు చనిపోయారు. 21 మందిని ఆసుపత్రుల్లో చేర్చారు.

ఆరోగ్య విభాగం అధికారులు మొత్తం జనాభాకంతా [illegible] టీకాలు వేయడం ప్రారంభించారు.

నేపా తుదిస్థావరం ట్యూటింగ్ చేరువ కనుమల్లోనే చైనా శిబిరాలు

కాల్టెక్స్ కంపెనీలచే 5 లక్షలు విరాళం

విశాఖపట్నంలో గవర్నర్‌కు సమర్పణ: నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి మరో 21 వేలు

హైదరాబాదు, జనవరి 4

ఇండియాలోని కాల్టెక్స్ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ పాచ్. డి. డెన్నిస్ నిన్న సాయంత్రం విశాఖపట్నంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీ నగేశ్‌కు జాతీయ రక్షణనిధి నిమిత్తం 5 లక్షలకు చెక్కును సమర్పించారు.

నాగార్జునసాగర్ డాం వ్యవస్థ పరిపాలన చీఫ్ ఇంజనీర్ జాఫరలీ గత మంగళవారమువాడు రక్షణ నిధికి గాను 21 వేల రూపాయలను రెండు ఉంగరాలను ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. మల్లారెడ్డికి సమర్పించారు. దీనితో నాగార్జునసాగర్ డాం వ్యవస్థ మండి యిప్పటికి రక్షణనిధికిగాను లక్ష21 వేల రూపాయల నగదు 25 బంగారు ఆభరణాలు లభించాయన్నమాట.

నల్గొండ జిల్లానుండి ఇప్పటికి 5.06 లక్షలు

రక్షణనిధికి నల్గొండ జిల్లాలో యిప్పటికి 5.06 లక్షలు వసూలయినట్లు కలెక్టర్ అల్లాయాథాన్ నేడు ప్రకటించారు. డిసెంబర్ 19 మంది 25 వరకూ జరుపబడిన నిధి సప్తాహం సందర్భముగానే 2.84 లక్షలు వసూలయినాయన్నారు.

సాధారణముగా కాటకానికి గురవుతూ ఉండే దేవరకొండ పంచాయతి సమితి ప్రాంతములోనే ఆర్. డి. ఓ. శ్రీ కె. వి. భూపాలరావు, వి. డి. ఓ. శ్రీ సి. లక్ష్మీనరసింహారావుల కృషి ఫలితముగా 48 వేలు వసూలు అయ్యాయి. అధిక మొత్తము రు 5888లు చెరుకుపల్లిమండి లభించినది. శ్రీ దశరథరెడ్డి రు. 111, బొద్దుపల్లికి చెందిన శ్రీ అచ్యుతం రు. 1001లు విరాళము యిచ్చారు.

నల్గొండజిల్లా అధికారుల సమావేశ మొకటినిన్న కలెక్టర్ కార్యాలయములో జరిగినది. సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కలెక్టర్ జిల్లా యాథాన్ ముఖ్యమంత్రి విజ్ఞప్తిని దృష్టికితెచ్చిన రక్షణనిధి వసూళ్ళ ఉద్యమాన్నిగురించి తెలిపారు. తాను స్వయముగా ఒకరోజు పేత వాన్ని ఆపాంతర పరిస్థితి తొలగే వరకూ విరాళమిస్తున్నానని యితర అధికారులుకూడా అలాగే యిస్తారని ఆశిస్తున్నానని కలెక్టర్ అన్నారు. వేతనలో చేరదలచుకున్న వారు చేరవచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు.

ఒక్క వరంగల్లు నగరంలోనే 2న్నర లక్షల సేకరణ

వరంగల్లు నగరములో సేకరించబడిన రక్షణనిధి మొత్తమే 2 న్నర లక్షలయినట్లు నేడు అధికార వర్గాల ద్వారా తెలిసినది. తమ టార్గెట్ మొత్తాన్ని మించి జిల్లాలోని మహబూబాబాద్ పంచాయతిసమితి రు. 15వేలు, మరిపెడ పంచాయతి సమితి లక్షరూపాయలు సేకరించాయి.

పర్వంపేట జిల్లాకు పాకరక్షణసమితి వారు డిసెంబరాఖరువరకు రు. 81024 లు వసూలు చేశారు. జిల్లాకు జనాభా 70 వేలు మాత్రమే. ఈ జిల్లా [illegible] ఒక అంధుడు శ్రీ ఆచార్య [illegible] మూడు జిల్లాగా తాను దాచుకున్న రు. 16 లు రక్షణనిధికి ఇచ్చివేశారు.

షాద్‌నగర్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము

షాద్‌నగర్ స్థానిక ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము తమవంతు జాతీయ రక్షణ నిధికి రు. 8[illegible] విలువగల దుప్పట్లు, మఫ్లర్లు పంపబడ్డాయి. సంఘ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు కలసి మరో రు. 88 లను కూడా నిధికి పంపారు.

కరీంనగర్‌లో ఇ. వి. సరోజ నృత్యం

కరీంనగరము జిల్లా యూత్ కల్చరల్ అసోసియేషన్ సమక్షమున రక్షణ నిధి సేకరణకై జనవరి 13 న కరీంనగర్ గర్ల్సు హాస్టలులో ప్రఖ్యాత నాట్యకార కుమారి ఇ.వి. సరోజ నృత్య ప్రదర్శనము ఏర్పాటు చేశారు.

రక్షణ నిధికి శాంతారాం చిత్రం ప్రదర్శన

జాతీయరక్షణ నిధికిగాను హైదరాబాదులోని ఆంధ్రబాలానంద సంఘము ఈయేడు కొన్ని ప్రత్యేక కార్యక్రమములను ఏర్పాటు చేస్తున్నారు. అందులో మొదట 6 వ తేదీ ఆదివారము ఉదయము 8-30 గంటలకు రాష్ట్రపతి బహుమతి పొందిన శాంతారామ్ విల్లలచిత్రము "పూల్-బార్-కలియాణ్" ప్రభాత్‌టాకీసులో ప్రదర్శిస్తున్నారు. పిల్లల కొరకు ప్రత్యేకముగా ప్రాయబడిన నృత్యాలూ, నాటికలూ ముమ్మందు ఏర్పాటుచేయబడునని సంఘ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

రక్షణనిధికై పాటకచేరీ

19వతేదీ రాత్రి 8 గంటలకు నానక్‌రామ్‌భగవాన్‌దాస్‌అగర్వాల్ వైస్ కాలేజీ పత్తర్‌గట్టిలో చుడీబజార్ భారత కళానికేతన్ వారిఆధ్వర్యమున గాయకుడు, మరియు ప్రసిద్ధనటుడైన వర్గీయ శ్రీ కుందన్‌లాల్ సైగల్ జ్ఞాపకచిహ్నముగా గానపఠ జరుపబడును.

ఈ సభకు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, బి.ఎస్.సి. మున్సిపల్ కౌన్సిలర్ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా ఉండగలరు. ఇందులో జంటనగరాల ప్రసిద్ధ గాయకులు, పాల్గొనుచున్నారు. ఈకార్యక్రమము ద్వారా వచ్చుఆదాయము జాతీయ రక్షణనిధికి ఇవ్వబడును.

తిండిలేక గడ్డితినడం చైనాలో 'దేశభక్తి'

పెకింగ్, జన 4

"మీ రేవన్నకంటే తక్కువ తినడము దేశభక్తి ప్రదర్శనం" అని చైనాలో ఎక్కడ పడితే అక్కడ పోస్టర్లిప్పుడు కనిపిస్తున్నాయి

ఆపలు 1958 లో ఆహారధాన్యాలతో ప్రారంభమైన చైనా రేషనింగ్ విధానము వస్త్రాలకు, కాయగూరలకు, నూనె, చక్కెర, మాంసాలకు కూడా విస్తరించిపోయింది 1955 వాటికి యావత్తు చైనాలోనూ రేషనింగ్ విస్తరణ పూర్తియయింది!

పీపుల్స్ రైతీ పత్రికలోని యాంగ్‌మా రాష్ట్రములోని యాంగ్‌పా జిల్లాలో పదిలక్షల మంది పేరే ఆహారము లభించక కేవలము గడ్డి తిన్నారనీ అది కూడా దేశభక్తి అని ప్రకటింపబడింది!!

ద్వారకవద్ద దీపగృహం

న్యూఢిల్లీ, జన 4

ద్వారకవద్ద (గుజరాత్ రాష్ట్రం) కొత్తగా దీపగృహం నిర్మింపబడింది. కచ్ సింధుశాఖ మొదట్లోవున్న ఈదీపగృహం ఆ ప్రాంతంలో నౌకాప్రయాణానికు చాలా సహాయపడుతుంది. తృతీయ ప్రణాళికా కాలంలో ఆప్రాంతములో అభివృద్ధి పరచబడే ఆరుపెద్ద దీపగృహాలలో యిదొకటి. అవాసనూ బాహాటవరణ పరిస్థితులలోగూడ దీనికాంతి 29 కిలోమీటర్ల దూరము కనిపిస్తుంది. దుమ్ము తుఫానులు రావటం, పొగమంచు యేర్పడటం, అంతా మసగ్గా వుండటం, ఆ సింధుశాఖలో తరచుజరుగుతుంటుంది కాబట్టి అక్కడ పొగమంచును సూచించే విద్యుచ్ఛక్తి సాధనము ఒకటి యేర్పాటు చేయబడింది. దీని దీపపు కాంతి 10 కిలోమీటర్ల దూరానికి కనిపిస్తుంది. ఈదీపగృహాన్ని, పొగమంచును సూచించే ఈ విద్యుచ్ఛక్తి సాధనాన్ని ఏర్పాటు చేయటానికి సుమారు తొమ్మిది లక్షరూపాయలు ఖర్చయింది.

గైర్ హాజరైన సిబ్బందికి జైలు శిక్ష

భారత రక్షణ నియమాలకు సవరణలు

న్యూఢిల్లీ, జనవరి 4

1932 వ సంవత్సరపు భారత రక్షణ నియమావళికి చేసిన కొత్త సవరణల ప్రకారం అపరాధులయిన ప్రభుత్వోద్యోగులకు జైలుశిక్ష విధించవచ్చు.

సరియైన కారణము లేనిదే ఆఫీసుకు రాకుండా గైర్ హాజరుకావడం అపరాధం. ఆ అపరాధానికి ఒక ఏడాది జైలుశిక్ష; జరిమానా విధిస్తారు. అలాగే ఉత్తర్వులను ధిక్కరించడం లేదా సరియైన కారణము లేనిదే తమ ఉద్యోగ విధులను వదిలిపెట్టిన ప్రభుత్వోద్యోగులకు జైలుశిక్ష విధించవచ్చు. లేదా జరిమానా విధించవచ్చు.

ఏ నిబంధన క్రింద ఏ ఉద్యోగి యైనా భారతదేశంలోగానీ, విదేశాలలోగానీ పనిచేయుచున్నారో ఆ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు సంక్రమించింది. ఈ ఉత్తర్వును పాటించని వారికి ఒక ఏడాది జైలుశిక్ష లేదా జరిమానా లేదా జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తారు.

ముద్రణాలయాల నుంచి ధరావత్తు

ముద్రణాలయాలకు సంబంధించిన 45వ నిబంధనలో మరికొన్ని క్లాజులు చేర్చి విస్తృత పరిచారు. ఒక నిర్దిష్ట కాలపరిమితిలోగా, కొంత మొత్తాన్ని ధరావతుగా కట్టాలని యిప్పుడు ప్రభుత్వము ముద్రణాలయాల యజమానులను కోరవచ్చు. ఈ ధరావతును ప్రభుత్వము తనకు దఖలు పరుచుకోవచ్చును. నిర్ణయించబడిన ఈ ధరావత్తు మొత్తాన్ని కట్టనప్పుడూ లేదా ముద్రణాలయము అపరాధంచేస్తూన్నప్పుడూ, ప్రభుత్వము ఆ ముద్రణాలయాన్ని మూసివేయవచ్చును.

ఉత్తర్వు ప్రకారము, అహారధాన్యాలకు గరిష్ఠధర నిర్ణయించబడితే అది ఒక రకానికి మాత్రమే పరిమితమైనదని అర్థం వచ్చేటట్లు అహారధాన్యాలను గురించిన నిబంధనకు సవరణ చేశారు.

డిసెంబరు ఉత్తర్వుల సమీక్ష, అత్యవసర సన్నాహం స్వాధీన పరచుకోవడము, పబ్లిక్ ఆవరణలలో అనుమతి లేకుండా ప్రవేశించిన వ్యక్తులను పంపివేయడము, అనేవి వద్దతులలో కంట్రోలుఉత్తర్వులను ఉల్లంఘించినందుకు విధించే జరిమానా పెంచడము- వీటికి సంబంధించి యితర సవరణలు చేయబడ్డాయి.

లా కాలేజి (ఉదయం విభాగము) విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు

యూనివర్సిటీ శాంపస్‌లో 6వ తేదీ శనివారము ఉదయము 11-30 గంటలకు మధ్యాహ్నాధ్యక్షులు శ్రీ కె. సుబ్బారావు "మన రాజ్యాంగము- సంక్షేమ రాజ్యము" అనుఅంశముపై వ్రాసి సమర్పిస్తారు.

ఆయుధ కర్మాగారం కూడా అరవైమైళ్లదూరంలోనే ఏర్పాటు

పెకింగ్‌లో శ్రీమతి సిరిమావో ముందుమాత్రం శాంతిపాఠం

ట్యూటింగ్ (సెయాంగ్-నేపా), జనవరి 4

నేపా ప్రాంతంలోని చిట్టచివరి అగ్రస్థావరం ట్యూటింగ్‌కు 60 మైళ్లదూరంలోనే టిబెట్‌లోఉన్న నిగిధీ అనుచోట చైనావారు ఆయుధాల కర్మాగారం స్థాపించి పనిచేస్తున్నారనీ ట్యూటింగ్‌నుండి ఒక్కరోజు ప్రయాణముతో చేరుకోగల కపంగ్లా కనుమప్రదేశంలో భారీయెత్తున సేనల్ని సమీకరించి ఉంచుతున్నారనీ యిక్కడికి తెలియవచ్చింది.

ట్యూటింగ్ సమీపపు లోయలోంచి చైనాసేనల కేంద్రీకరణ వ్రాయశాలన్నీ కనిపిస్తూనే ఉంటాయి. స్థానిక ప్రజలు శత్రువును ఎదుర్కొడానికి మరింత స్థయిర్యం చూపుతూ గ్రామరక్షణ దళాలుగా ఏర్పాటవుతున్నారు. ట్యూటింగ్ ప్రజలు శత్రువు తమపై దాడిచేసినప్పుడు ఏమాత్రము వెన్నివ్వక ఎదుర్కొని పోరాడుతున్నారు నేపా యుద్ధ రంగములో యీ స్థానిక ప్రజలు శత్రువుతో పోరాడిన సంఘటనలు తక్కువ.

శత్రువు మళ్లీ అకస్మాత్తుగా ముందుకురాకుండా ట్యూటింగ్ వ్రజలు విల్లంబులు, జరిసెలతో ఆత్మరక్షణచేసుకుంటూ అడవుల్లో వెళ్ళి నియాంగ్‌నదిమీద చైనావారు కట్టుకున్న వంతెనల్ని ధ్వంసముచేసివస్తున్నారు. చైనావారు వంపిన కొందరు గూఢచారుల్ని ట్యూటింగ్ పౌర రక్షణదళాలు నిర్బంధించాయి.

భారత రెడ్‌క్రాస్ బృందం హిమయాత్రి

తేజ్‌పూర్, జన 4: చైనావారు జాంగ్‌లో డిసెంబర్ 21నవిడుదలచేసిన 109 మంది భారత సైనికుల్ని బుధవారము రాత్రి తేజ్‌పూర్‌కు చేర్చిన భారత రెడ్‌క్రాస్ బృందం జబ్బుగా ఉన్న గాయపడిన సైనికులతో సహా సేలా ప్రాంతంలో 14 వేల అడుగుల ఎత్తున కొండలమీద హిమపాతంవల్ల దారిలభించక 17 గంటలపాటు ఉండిపోవలసి వచ్చిందట. ఇక్కడనే చలిబాధకు తట్టుకోలేక ఒక సైనికుడు మరణించాడు. ఒకొక్క సైనికుడికి 5 క్లాంగెట్లు కప్పినాకూడా ఆ రాత్రి చలి ఆగలేదట. సేలాదగ్గర రెడ్ క్రాస్ శిబిరాలు నడవడానికి వీలులేకుండా రెండడుగుల మందాన మంచుపేరుకొని పోయిందట.

తేజ్‌పూర్ చేర్చబడిన సైనికుల్ని విమానంలో ఢిల్లీకి చేర్చారు.

శ్రీమతి సిరిమావో ముందు చైనా శాంతి పాఠాలు

పెకింగ్, జన 4: ఇండియా-చైనాల మధ్య పరిష్కరించబడకుండా నిన్న సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోకు గౌరవార్థం తానిచ్చిన విందు సందర్భముగా చైనా ప్రధాని చౌ ఎన్ లై అన్నాడని సవరైనా వార్తా సంస్థ తెలుపుతున్నది. ఈ అభిప్రాయంతో సింహళ ప్రధాని అక్కడ పోజరయి ఉన్న ఆఫ్రోఏషియా రాజ్యాల ప్రతినిధులు అంతా పరిశీలించి తగు పరిష్కారం కూడా. యుద్ధం ద్వారా కాక సంప్రదింపుల ద్వారానే వివాదము పరిష్కారం కావాలన్న దృక్పథాన్ని ఏ పరిస్థితుల్లోనూ చైనా ప్రభుత్వము వదులుకోదని కూడా చౌ ఎన్ లై తన ప్రసంగంలో పేర్కొన్నాడట

ఉప ప్రధాని వంతపాట

నేడు జన్మ 15వ స్వాతంత్ర్య దినోత్సవ సభలలో చైనా ఉపప్రధాని మార్షల్ చెన్ యి ప్రసంగిస్తూ కూడా ఇండియా-చైనా సరిహద్దు వివాదం శాంతియుతంగానే పరిష్కారం కావాలనే తన విధానాన్ని చైనా ఎన్నడూ మార్చుకోదనీ యుద్ధముద్వారా పరిష్కారానికి చైనా వ్యతిరేకమేనని అన్నట్లునవరైనా వారాన్నాసంస్థ పేర్కొన్నది. ఈశాంతియుతపరిష్కారవిధానమసారమే చైనా యుద్ధ విరమణ ప్రకటించి సరిహద్దుల్లో తీసివేతను సడలింపజేస్తూ తన సేనల్ని ఉపసంహరించుకున్నదని కూడా మార్షల్ చెన్ యి అన్నాడు. కొలంబో సమావేశములో అరుఆఫ్రేషియా రాజ్యాలవారు యుద్ధ విరమణ పరిస్థితి బలపడాలనీ ఉభయ దేశాలమధ్య సంప్రదింపులు సాగాలనీ అభిప్రాయానికి వచ్చినట్లు ఆతడు ప్రస్తావించాడట.

సివిల్ అధికారుల్లపై నాగుల కాల్పులు

ఇంఫాల్, జన 4

ఇంఫాల్ నుండి దిమాపూర్ కు సాయుధ సైనికుల కావలాకింద ప్రయాణంచేస్తున్న సివిలియన్ శకటాలమీద మాల్ అనుచోట దాగి ఉండి సాయుధ నాగ విప్లవకారులు ఈ ఉదయం కాల్పులు జరిపారు.

ఉభయపక్షాలా కాల్పులు తీవ్రంగా సాగాయనీ మోటారు శకటాల్లోని ముగ్గురు గాయపడ్డారనీ తెలుస్తున్నది ఇందులో ఒకరి పరిస్థితి ఆందోళనకరముగా ఉంది.

నాగ నాయకుల విడుదల

గత జనరల్ ఎన్నికలకుముందు చట్ట వ్యతిరేకంగా దేశద్రోహ చర్యలకు పాల్పడుతున్నారన్న నేరంపై అరెస్టు చేయబడిన మణిపూర్ నాగ కౌన్సిల్ అధ్యక్షుడు [illegible] మరి ఐదుగురు నాగనాయకులు విడుదలచేయబడ్డారు.

కోల్వెజి రోడ్డుపై వంతెనలు ధ్వంసం

జాడోట్‌విల్‌కు 20 మైళ్ల దూరాన కటాంగా సేనల ప్రతిఘటన

లాలిన్వరీ, జనవరి 4

నిన్న జాడోట్‌విల్‌ను వశపరచుకున్న ఐక్యరాజ్య సమితి సేనలు నేడు కటాంగా అధ్యక్షుడు షోంబేకు తుది స్థావరంగా మిగిలిపోయిన కోల్వెజిమీదకు నడుస్తున్నందున ముళోంగ్విషి అమచోట కటాంగా సేనలు రోడ్డువంతెనను ధ్వంసంచేసి ఎదిరిస్తున్నట్లు యిక్కడికి వర్తమానం చేరింది.

నేటి మధ్యాహ్నము వంతెన ధ్వంసము చేయబడిందట. ఈ ప్రదేశం జాడోట్‌విల్‌కు 20 మైళ్ళ దూరాన ఉంది. ఇప్పుడిరోడ్డుమీద యుద్ధము సాగుతున్నదట.

ఇక్కడికి 15 మైళ్ళ దూరానగలగుబా అనుచోట కూడా మరో వంతెనను ముందుజాగ్రత్తపై కటాంగా సైనికులు నేడే ధ్వంసము చేశారని కూడా తెలిసినది. యుద్ధ వివరాలింకా అందలేదు.

జాడోట్‌విల్ నుండి వచ్చిఆవుతూ కటాంగా సేనలు విద్యుచ్ఛక్తి నిర్మాణాలన్నింటిని యొక్కువగా ధ్వంసం చేశాయనీ వాటిని బాగుచేయడానికి బాల్గునెలలయినా పడుతుందనీ తెలుస్తున్నది.

బ్రిటన్, అమెరికా, బెల్జియంల మంతనాలు

కటాంగా సేర్పాటును పోంబే అంగీకారము లేకపోయినా సరే నిర్మూలి చడానికి సమితి గట్టిగా తలపెట్టిన ఈ పరిస్థితిని గురించి బ్రిటన్, అమెరికా, బెల్జియంలు తీవ్రముగా ఆలోచనలు సాగిస్తున్నట్లు తెలిసినది కూడా. యిప్పటి పరిస్థితుల్లో పోంబే ఎలిజబెత్‌విల్ తిరిగి రావడమే అందరికీ శ్రేయస్కరమని యీ రాజ్యాలు భావిస్తున్నాయట

సమితిసేనల ప్రగతిని అమెరికా పూర్తిగా బలపరుస్తున్నది. జాడోట్‌విల్ పతనం కటాంగా సేర్పాటు విరోధికి కీలక సంఘటనమని వ్యాఖ్యానించబడుతున్నది.

పోంబే అనుసరించగల మూడు మార్గాలు

ప్రస్తుతం కోల్వెజిలో ఉన్నాడని భావించబడుతున్న పోంబే ఎలిజబెత్‌విల్‌కు తిరిగివచ్చి కటాంగా-కాంగో లీనీకరణ చర్చలను సామరస్యమైనా [illegible] రయ్య, ఇ. బుకెట్టి, కూన లక్ష్మయ్య. కంబోలు రాములు, పట్వారి రాంకిషన్‌రావు, కె. బాలకృష్ణయ్య, సి. హెచ్. రంగస్వామి, వి. బాలస్వామి (సభ్యులు).

ఉమేష్‌నగర్ రైలు ప్రమాదంలో 42 గురి మృతి, 100 కిగాయాలు

పాట్నా, జనవరి 4

బిహార్‌లో ఈశాన్య రైల్వేకు చెందిన ఉమేష్‌నగర్ రైలు స్టేషనుకు సమీపములో ఈవేళ ఉదయం జరిగిన రైలు ప్రమాదంలో మొత్తం42 మంది మరణించారనీ100 మందిపైగాగాయపడ్డారనీ తెలుస్తున్నది. ఈ ప్రమాదంపై సోమవారంనాడు సిమ్లాలోని రైల్వేభద్రతా విభాగం కమీషనర్ శ్రీ డి. సి. దేశాయి విచారణ జరుపుతారు.

గాయాలుతగిలినవారికీ, ఈ ప్రమాదములో చనిపోయినవారి బంధువులకూ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ తన మద్రాసు మకాం నుండి తన హృదయపూర్వక సామభూతిని తెలియజేశారు.

ఈశాన్యరైల్వేపై సాహెబ్‌పూర్ కమాల్ ఖగారియా స్టేషన్‌ల మధ్య ఉమేష్ నగర్ వద్ద ఒక మెయిల్ బండి ప్రత్యేక ప్రమాదానికి లోనయినది. జిల్లా మెజిస్ట్రేట్ పోలీస్ బృందం మరియు రైల్వే వైద్యబృందం వెంట ప్రమాద స్థలానికి వెళ్లారు.

ప్రమాదానికి లోనైన యీ రైలు 3డౌన్ అవధ్ తిర్హుట్ మెయిలు. ఈ రైలు ప్రమాదంలో 42మంది చనిపోయారు.100 మంది పైగాగాయపడినవారు.ఇది సెంట్రల్‌ప్యాసింజరు రైలుతో గుద్దుకున్నదని తెలుస్తున్నది.

ఈప్రమాదంలో మరణించినవారిలో ఒక ఆర్.ఎం.ఎస్.పోర్టర్ ఒక ప్యూను మరోఇద్దరు ఆర్. ఎం. ఎస్. ఉద్యోగులు మరణించారు ఆర్. ఎం. ఎస్. లోగీ పూర్తిగా ధ్వంసమైంది. బిహార్ పోస్టుమాస్టర్ జనరల్ మేజర్ రెడ్డి రైల్వే డివిజనల్ ట్రాఫిక్ సూపరింటెండెంట్, బిహార్ సర్కిల్ ఇతర ఏజండ్టి ప్రధాన అధికారులు నేటి ఉదయం ప్రమాదస్థలానికి వెళ్లారు.

మెయిలు ట్రయిను యొక్క మూడులోగీలు 25 అప్ ప్యాసెంజరు రైలుమూడులోగీలు ఈప్రమాదంలో నష్టమైనవి. మెయిలులోని 5 పెట్టెలోగీ తగులబడిపోయింది. నేటివేకువఝామున 4-30 గంటలకు ఈప్రమాదము జరిగినది. గాయపడినవారిలో 55 మంది ఖగారియా ఆస్పత్రిలో చేర్చబడినారు.

బోత్, ధర్మపురి, డోర్నకల్ మున్సిపాల్టీలు

ఎన్నికయిన అధ్యక్ష, ఉపాధ్యక్షుల వివరాలు

హైదరాబాద్, జనవరి 4

బోత్ మునిసిపాల్టీ అధ్యక్షుడుగా శ్రీ లాలారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ రాజారెడ్డి ఎన్నికయినారు.

ధర్మపురి మునిసిపాల్టీ అధ్యక్ష పదవికి శ్రీ కె. గంగారాం, ఉపాధ్యక్షుడుకు శ్రీ వి.రామచంద్రము ఎన్నికయ్యారు.

డోర్నకల్ మున్సిపల్ అధ్యక్షుడుగా శ్రీ గండి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ నందూలాల్ లు ఎన్నికయినట్లు తెలుపబడింది.

యు.ఎస్. ఇచ్చే సహాయంపై బి. కె. నెహ్రూ సంప్రదింపులు

వాషింగ్‌టన్, జన 4

భారత రాయబారి బి.కె.నెహ్రూ భారతదేశానికి యుద్ధపు స్టేట్సు ఇచ్చే సహాయం విషయమై రక్షణశాఖ కార్యదర్శి రాబర్టు మెనమరాతో ముప్పది నిముషాలు సంప్రదించారు. నేడే బి.కె. నెహ్రూ భారత దేశానికి వెళ్ళుతున్నారు.

శుక్రవారము శ్రీ నెహ్రూ స్టేటు సెక్రెటరీ డీన్ రస్క్ అండ్ అండర్ సెక్రెటరీ ఫిలిప్స్ టాల్బాటులతో సంప్రదించారు.

పంజాబ్ రాష్ట్రవార్షిక ప్రణాళిక

1963-64 వ్యయం 89.24 కోట్లు

చండీఘర్, జనవరి 4

1963-64 సంవత్సరానికై పంజాబ్ ప్రభుత్వ ప్రణాళికా వ్యయం రు. 89.24 కోట్లకు నిర్ణయించబడింది.

పంజాబ్ ప్రభుత్వము మరియు ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు రెండు రోజులు చర్చల జరిపి పంజాబ్ 1963-64 వార్షిక ప్రణాళిక వ్యయాన్ని పై మొత్తానికి కుదించారు.

1963-64 లో వరదల నిరోధానికై ఈ ప్రణాళికలో రు. 8 కోట్లు కేటాయించబడింది.

నేపా ప్రాంతంలోని సరిహద్దు రోడ్ల వ్యవస్థ

న్యూఢిల్లీ, జనవరి 4

నేపా ప్రాంతంలోని [illegible] రోడ్ల వ్యవస్థపై చేయబడిన [illegible] ఆరోపణల దర్యాప్తును కామన్ వెల్త్ పార్లమెంటరీ పార్టీ బృందం [illegible] వేళంలో ప్రధాని నెహ్రూ [illegible] తెలిపారు.

ఈ నెలలో జరిగే పార్లమెంటు సమావేశంలో అటూర్ని జనరల్ కురియు వ్యాయమ మ్రణాలు [illegible] పరిహారమను అంశము [illegible] రాజ్యాంగానికి సవరణను [illegible] గూడా ప్రధాని చెప్పారు. [illegible] విమానాల ద్వారా [illegible] ఉద్దేశించిన సరుకులు [illegible] మార్కెట్‌లో విక్రయ [illegible] ఆరోపణపై [illegible] గూర్చి దర్యాప్తు చేయిస్తారు.

ఇండియాతో, రష్యాల మైత్రి

అమెరికాకు శ్రేయస్కరమని వాషింగ్టన్ పోస్టువ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 4

మెత్తనిమాటలు, ఖంగుమనే కరుకులూ మాస్కోనుంచి న్యూఢిల్లీదిశగా ధారావాహికముగా ప్రవహించడము ఇండియాకు శ్రేయస్కరము అయ్యేట్టయితే, పైకి అంత స్పష్టముగా కనిపించకపోయినా అది అమెరికాకు లాభదాయకమే అని వాషింగ్టన్ పోస్టు యిటీవల వ్యాఖ్యానించింది. ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:- దూరప్రాచ్య వ్యవహారాల సహాయకార్యదర్శి శ్రీ హారిమన్ రష్యా-ఇండియాల మైత్రి అమెరికాకు లాభకరమంటూ అందుకు రెండు కారణాలు చూపించారు ఇది మూఢముగా అయిన దేశానికి గొప్ప సేవ చేసినవారయినారు. రష్యా ఆర్థిక సహాయము భారతదేశము అభివృద్ధి తోడ్పడుతుందనీ భారతదేశం అభివృద్ధి చెందడము వాంఛనీయమనే సంగతి అలాంటి స్వేచ్ఛాప్రపంచము అర్థికంగానూ, సాంఘికముగానూ పురోగమించడానికి యిది మార్గదర్శకము కూడా అవుతుందని ఆయన గతవారం ఒకటెలివిజను ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అంతేకాక ఇండియాతో రష్యా సఖ్యముగా వుండడము ఇండియాకు సహాయము చేయడము వల్ల రష్యా-చైనాల సంబంధాలకు వ్యాఘాతము ఏర్పడే అవకాశము కూడా వుందని శ్రీ హారిమన్ స్పష్టపరిచారు.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పాశ్చాత్య రాజ్యాలతో పూర్తిగా అట్టు కట్టడంలేదని విమర్శించేవారికి, లోకజ్ఞానంతో కూడిన యీ హారిమన్ భావాలు కనువిప్పు కలిగించగలవు. యాంత్రియాపై చైనా దండయాత్ర చేయడంవల్ల రష్యా, చైనాల మధ్య ఉద్విగ్నత పెరిగినా, అందుకు సంతోషంతో చంకలు ఎగరవెయ్యాలని శ్రీ నెహ్రూకు కోరికా లేదు. అలా చేయడం మంచిదికాదు. చైనీయులకు రష్యా ఎంతవరకు విగ్రహింపగలదు అనే విషయము సందేహాస్పదముగా వున్న యీ తరుణములో తనకు సహాయము చేస్తున్న రష్యాను యిరుకున పెట్టడము తెలివితక్కువ.

ఇది ఇలా వుండగా తనకు ఆర్థిక సైనిక సహాయము ఎక్కడ నుండీ అర్థించినా దానిని ఆయన ప్రస్తుతము స్వీకరించవలసి వున్నది బాహాటంగా పాశ్చాత్యరాజ్యాలతో చేతులు కలిపినందువల్ల ఆయనకు ఇప్పుడు కొత్తగా ఒదిగే దేమీ వుండదు. అలా చేస్తే ప్రాచ్యదేశాలనుంచి ఇప్పుడు అందుతున్న సహాయాన్ని శ్రీ నెహ్రూ ఒదులుకోవలసి రావచ్చును.

దేవస్థానం ఆస్తులపై పిటిషన్ల కొట్టివేత

హైదరాబాదు, జన 4

శేషగిరిలోని చెన్న శేషస్వామిదేవస్థానపు ఆస్తుల నిర్వహణకయి ఏర్పాటైన శ్రీ మోహన్ రావు కమిషనర్ పై గోవింద యాదయ్య రుస్తుంజీగ్ నట్టి గుర్రంచెర్యుగూర్చి లేట్ నర్సింగ్ రాజా జారసులు వారాయణజాన్ గూర్చి ఈ భూముల కౌలు స్వీకారదారూ రెండవ అడిషనల్ జడ్జి సిటి సివిల్ కోర్టులో పెట్టిన పిటిషన్లు విచారింపబడి ఈ నెల 28వ తేదిన తీర్పు చెప్పబడినది. జడ్జి పిటిషనర్ల వాదనల తోసివేస్తూ ఖర్చులతో సహా పిటిషన్లను కొట్టివేశారు.

ఈ ఆస్తులు దేవస్థానానివని సిటి సివిల్ కోర్టువారు ఇదివరకే తీర్పు చెప్పారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం

హైదరాబాద్, జనవరి 4

న్యూఢిల్లీలో జరిగిన పరిశ్రమల యజమానులు, పనివారల కేంద్రస్థ సంయుక్త సమావేశములో పారిశ్రామిక శాంతిపై చేయబడిన తీర్మానము మూడవ క్లాజు, శ్రామిక శక్తి, యంత్రాగారాలు, వస్త్రసంపదలను సంపూర్ణముగాను చక్కగాను వినియోగించుటూ ప్రతి బంధకాలన్నింటినీ తొలగించడముద్వారా గరిష్ఠ ప్రమాణములో ఉత్పత్తులను పొందించవలసిన అవసరాన్ని పేర్కొంటున్నది. "సాధ్యమైన చోట్లలో పారిశ్రామిక సంస్థల అదనపు పిట్టలు, అదనపు వేళలు తేదా అదిహారాలలో, సెలవు రోజులలో పరస్పర అంగీకారము ద్వారా పనిచేయాలని తీర్మానించడినది. తీర్మానములో పేర్కొనబడిన పరస్పర అంగీకారము ప్రాతిపదికపై ఈతీర్మానాన్ని అమలు పరచవలసిన అవశ్యకతను గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రములోని పారిశ్రామిక సంస్థల వారందరికి పొట్కి చెప్పదలచింది.

శుభకృత్ సం॥ పుష్య శు॥ దశమి
వ 1-4 ఘ॥ 10-43
ఉ వ 8-17 మొ॥ 1-47 వరకు
(శాలివాహన శకము: 15-10-1884)
5-1-1963 శనివారము

"తాన సుతుం డగుట
దెలియంగా నగు మను
లాత్మ వీర్య కలనం
బెచ్చోవైనం జేయఁగ
ముని భావా నూనత
ఋష్యశృంగుఁ డాదిగఁ
గనుటన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

5 జనవరి 1963

శని వారము

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

—(0)—

యథా ప్రకారము ప్రతిసంవత్సరము వలెనే యీసారి గూడ యీనెల ఒకటవ తేదీనాడు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము ప్రారంభమైనది. ఇది యిరువది మూడవ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము. ప్రస్తుత దేశ పరిస్థితులలో యీ సంవత్సరము పారిశ్రామిక ప్రదర్శనము జరుగునో జరుగదో యని భావించబడినది. కాని నిర్వాహకులు యీ ప్రదర్శనమును నడుపుటకే నిశ్చయించినారు. ఇది సరియైన నిర్ణయమనియే చెప్పవచ్చును. ప్రజలలో పారిశ్రామిక మనస్తత్త్వము, యితోధికము పెంపొందవలసిన అవశ్యకత యీనాడు యెన్నియో రెట్లు పెరిగినది. ఈప్రదర్శనము యిందుకు తోడ్పడగలదని ఆశించుచున్నాము.

గడచిన కొన్ని సంవత్సరాలలో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనసంఘము ఆర్థిక సుస్థిరత్వము సంపాదించినది. ఇది ప్రశంసనీయమైనవిషయము. దేశ రక్షణనిధికి యిప్పటి వరకు యిరువదివేల రూపాయలను యీ సంఘము విరాళముగా నిచ్చినది. అంతేగాక యీ ప్రదర్శనము జరుగు ప్రతిరోజు ఐదు నూర్ల రూపాయల చొప్పున మొత్తము మరొక యిరువదివేల రూపాయలను గూడ యిచ్చుటకు యీ సంఘము నిశ్చయించినది. పారిశ్రామిక ప్రదర్శన సంఘము కొన్ని మంచి సంస్థలనుగూడ నిర్వహించుచున్నది. ఇందులో పేర్కొనదగినవి బాలికలపాలిటెక్నిక్ మరియువనితా మహా విద్యాలయము అను మహిళాకళాశాల. ఈ రెండు సంస్థలు దినదినాభివృద్ధి జెందగలవని మేము ఆశించుచున్నాము.

ఈసారి ప్రదర్శనమును ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ, ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ చేసిన ప్రసంగములో గమనించవలసిన కొన్ని ముఖ్యాంశములు గలవు. వీనిలో మొదటిది కృష్ణా-గోదావరీ నదీ జలాల సమస్య. ఈ రెండు నదుల జలాల వినియోగము పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్‌కే చెందవలెనని శ్రీ యస్. కె. పాటిల్ గారు ఉదాటించినారు. కావున యీ నదీజలాలపై నిర్మించ దలచిన ప్రాజెక్టులను మంజూరు చేయించుటకు శ్రీయస్. కె. పాటిల్ గారి సహాయ సహకారాలు మనకు సంపూర్ణముగా లభించగలవని ఆశించవచ్చును. రెండవది ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి లోటును గూర్చిన అంశము. ఈ విద్యుచ్ఛక్తి లోటును నివారించుటకు గూడ నదీజలాల ప్రాజెక్టులు మిక్కిలి అవసరము. మూడవది పారిశ్రామికముగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడియున్న సత్యము. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కలిగిన రాష్ట్రము. అయినప్పటికిని యీ రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు, వనరులు ఉన్నవి. దేశ శ్రేయస్సు దృష్ట్యా యీ అవకాశాలను వనరులను పూర్తిగా వినియోగించుకొనవలసి యుండును. అందుచేత ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికొరకు సంపూర్ణమైన సహాయ, సానుభూతులు లభించ వలసియుండును. ఇందుకొరకు ఆంధ్ర ప్రదేశ్‌తో గాఢమైన పరిచయము కలిగిన కేంద్ర మంత్రులు తగు సహాయము చేయవలసిన అవశ్యకత గలదు. ఈ విధముగా పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవ సందర్భములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యసమస్యలనుగూర్చి ప్రస్తావన జరుగుట గమనించదగిన విశేషము; ఈ సమస్యలు, విశేషించి నదీ జలాలకు సంబంధించిన సమస్యలు త్వరలోనే పరిష్కారము కాగలవని ఆశించుచున్నాము.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనమునుగూర్చి ప్రతిసంవత్సరము కొన్ని విమర్శలు ప్రతికలలో జరుగుచున్నవి. అఖిలభారత పారిశ్రామిక సంఘము యీ విమర్శలను గుర్తించినదని మేము విశ్వసించుచున్నాము. పారిశ్రామిక వ్యవహారాలకన్న వినోద విలాసాలకు యీ ప్రదర్శనములో హెచ్చు ప్రాధాన్యము లభించుచున్నదని యీవిమర్శలు ఉద్ఘాటించుచున్నవి. కావున పారిశ్రామిక సంఘము వీనిని గుర్తించి తగు చర్యలను తీసికొనగలదని ఆశించుచున్నాము.

శ్రీ చిలువేరు సాంబయ్యకు సన్మానం

దేవరకొండ, జన 4

దేవరకొండ పురపాలక సంఘాధ్యక్షులగు శ్రీ చిలువేరు సాంబయ్యగారి సన్మాన సభకల్లగొండజిల్లా చేనేత సహకార సంఘాల పక్షమున గతనెల 30వ జరిగినది. ఈ సభకు జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీఆర్.డి.జి. విద్యాంతిగారు అధ్యక్షత వహించారు. జాతీయాభిమానులు, సహకారప్రియులు, ఉదార స్వభావులూ అయిన శ్రీ సాంబయ్యగారు పురపాలక సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికయినందులకు తమ హర్షాన్ని వెలిబుచ్చుచూ, శ్రీ యం. నర్సయ్య జిల్లాచేనేత కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ గంజిమల్లయ్య కట్టంగూరు చేనేత సహకార సంఘాధ్యక్షులు, శ్రీ గడ్డము రాములు, మేనేజరు ముసిపట్టు చేనేత సహకార సంఘం, శ్రీ జి. నాంబయ్య మేనేజరు చండూరు చేనేత సహకార సంఘము మొదలగు ప్రముఖులు, శ్రీ సాంబయ్య గారిని అభినందించుచూ వారంతవరకు కొనర్చిన సేవలను ప్రశంసించిరి.

సభాధ్యక్షులు శ్రీ సిద్ధాంతిమాట్లాడుచూ, వెనుకబడిన సమాజము నుండి వచ్చిన శ్రీ సాంబయ్యగారి సేవాతత్పరతను, వ్రతదీక్షను, వంశపారంపర్యమైన గుర్తెరింగి, వారిని పురపాలక సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకొని, దేవరకొండ ప్రజలు విజ్ఞత ప్రదర్శించారని అన్నారు.

ఈ సందర్భములో జిల్లా చేనేత సహకార సంఘాల పక్షమున ఇరవై కొన్ని సంస్థల పక్షమున శ్రీసాంబయ్యగారిని పుష్పమాలాలంకృతులుగా జేసి సన్మానించినారు.

చైనా రాజ్యవిస్తరణ శాంతి

రంగూన్ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 4

బర్మాలోని "నేషన్" అనే ప్రముఖ దినపత్రిక తన సరిహద్దుల విషయమై చైనా ఉద్దేశపూర్వకంగా అస్పష్టమైన అయోమయ నిర్వచనాలు చేస్తోందని, వ్యాఖ్యానించింది. చైనాలోని ప్రస్తుత నాయకత్వము చరిత్ర గర్భంలో లీనమైపోయిన తన పూర్వ సామ్రాజ్యాన్ని గుర్తించి కలలు కంటూ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించ గోరుకోందని ఆరోపించింది. రష్యా, మంగోలియా మొదలైన దేశాలలోని కొన్ని ప్రాంతాలను భారత భూభాగంలోని పెద్ద పెద్ద ఖండాలను తనవిగా చూపించే చైనా పటాలను గురించి ప్రస్తావిస్తూ ఆ పత్రిక యీలా వ్రాసింది: "స్పష్టమైపోయిన ప్రాంతాలను" తిరిగి చేజిక్కించుకోవాలన్న కోరికపెకింగ్ ప్రకటనలలో అడుగడుగునా గోచరిస్తుంది. చైనా విదేశాంగ విధానం యీ భావాలకనుగుణంగానే తీర్చబడుతోంది. 1949లో చైనా కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినప్పుడు టిబెటు, మంగోలియా, టిబెట్, హాంగ్ కాంగ్, తైవాన్-యీ మొదలైన ప్రాంతాలను స్వాధీనపరచుకొనే సమస్య వారికెదురైంది. వాస్తవిక పరిస్థితులదృష్ట్యా టిబెట్‌ఒక్కటే తనకు మింగుడుపడేట్టు తోచింది. ప్రతీకారభీతి లేకుండా టిబెటు మనుకున్న ప్రకారం ఆదికబళించింది. కాని అటు తైవాన్‌ను, పోర్తుకు ఆవలవున్న దీవులను స్వాధీనపరచుకోవడానికి మాత్రం దానివల్ల కాకపోయింది.

ప్రస్తుతం ఇండియా, చైనా పత్తిని ఎదుర్కొంటోంది. ప్రస్తుత తగాదా బలితంగా చైనీయులు తగినంత భూభాగాన్ని ఆక్రమించుకోగలిగినట్లయితే యితర వివాదాస్పద ప్రాంతాలలోకి కూడా చైనా కొరబడడానికి మార్గం సుగమం అవుతుంది. "అధునిక చైనా సంగ్రహ చరిత్ర" అనే పేరుతో 1954 లో పెకింగ్‌లో ప్రచురితమైన ఒక చైనా పాఠ్యపుస్తకంలో వున్న పటాన్ని చూస్తే చైనా విస్తరణ కాంక్ష ఏ ప్రమాణంలోవున్నదీ బోధపడుతుంది. ఈ పటం ప్రకారం కజక్‌స్థాన్, కిర్గిజియా, తజకిస్థాన్-ఈ సోవియట్ రిపబ్లిక్‌లలో కొన్ని ప్రాంతాలు, దూరప్రాచ్య రష్యా భూభాగములోని కొంత ప్రాంతము యీ పటములో చైనాలోని భాగాలుగా చూపబడ్డాయి. అస్సాం, నీఫా వాగాలాండ్- ఈ భూభాగాలన్నీ కూడా 1828 లో బర్మాదేశ పటమునకు దత్తం చేయబడినట్లుగా యిందులో వర్ణించబడింది. వీటన్నిటినిబట్టి చూస్తే ముందుముందు రష్యా-చైనాల మధ్యకూడా పరిహద్దు వివాదాలు పొడచూపే అవకాశం లేకపోలేదని తోస్తుంది.

సింహళీయుల శాంతి యాత్ర

ప్రధాని నెహ్రూను కలిసి బౌద్ధ పరివ్రాజకులచే తీర్థం వితరణ

న్యూఢిల్లీ జన 4

భారతదేశానికి వెలదినాల శాంతి యాత్రకై వచ్చిన 44 మంది సింహళీయుల బృందం వారిలో 31 మంది బౌద్ధ పరివ్రాజకులు-నిన్న ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి మంత్రపూతమైన తీర్థమిచ్చి భారత విజయానికై ప్రార్థనలు సలిపింది. ఈ బృందం సింహళ ప్రైమిమినిస్టర్‌ను కూడా కలిసింది

ఈ శాంతి యాత్రా బృందానికి సింహళ ప్రభుత్వ పూర్తి మద్దతు ఉన్నదని బృందం నాయకుడు శ్రీ రతన్ జ్యోతి అన్నారు. బుద్ధ భగవానుని జన్మభూమి అగు భారతదేశాన్ని మా మాతృదేశంగా భావించుకుంటాం. అందువల్ల భారతదేశం విపత్తు మా విపత్తు అని కూడా ఆయన అన్నారు. కొలంబోలో డిసెంబరు 18 న 700 మంది బౌద్ధ పరివ్రాజకులు మహావాయక ధారు అధ్యక్షతన సమావేశమై భారత విజయానికి ప్రార్థనలు జరిపారని ఆయన చెప్పారు.

ఈ శాంతి యాత్రా బృందం డిసెంబరు 18 న మద్రాస్ చేరుకుంది భారత మహాబోధ సంఘం ఆహ్వానంపై ఈ బృందం బొంబాయి, సాంచి ఆగ్రాలకు వెళ్ళింది. సంకిస్స, వారణాసి, సారనాథ్‌లకు కూడా వెళ్ళి డిసెంబరు 20 న సింహళానికి వెళ్ళిపోతుంది.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరాము ప్రసాద్ జనవరి 6వ తేదిన ఉదయము 10గంటలకు హైదరాబాదు నుంచి ఇయలదేరి మద్రాసు వెళ్తారు. అక్కడి నుంచి తిరుపతి వెళ్ళుతారు. జనవరి 9 వ తేదీ రాత్రి 7-20 గం. లకు మద్రాసు నుంచి విమానములో హైదరాబాదుకు వస్తారు.

బలిష్ఠమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది

సైన్సును, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రాష్ట్రపతి ఉద్బోధ

విశాఖపట్టణం, జనవరి 4

వ్యవసాయాన్ని, పరిశ్రమలను శాస్త్రీయపద్ధతిలో అభివృద్ధిపరచనిది బలీయమైన ప్రజాస్వామిక వ్యవస్థానిర్మాణంలో అనేకమైన ఉపయోగకారిగాలేదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ప్రకటించారు.

ఆంధ్రా యూనివర్సిటీ ఆవరణలో కొత్త లెక్చరర్ల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ రసాయన శాస్త్రాలను అందుకోగల శాస్త్రీయ అభివృద్ధిని నేడు సాధించడానికి గల కారణం అదిఎన్నో సంవత్సరాలకుండి అన్నిరంగాలలోనూ సైన్సును వినియోగించుకోనడమేనని చెప్పారు. ఎవరు ఏదేశం శాస్త్రీయ సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించినా అది మానవాళి సంక్షేమానికి ఉపయోగపడాలని మానవ సంక్షేమమే ధ్యేయముగా శాస్త్రీయ పరిశోధనలు జరుగాలని రాష్ట్రపతి కోరారు.

ఈ కార్యక్రమములో రాష్ట్ర గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్, విద్యామంత్రి పి. వి. జి. రాజు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ పాల్గొన్నారు.

రక్షణ నిధి వసూళ్లు

హైదరాబాదు, జనవరి 4

ప్రజాశాంతి, పంచాయతీరాజ్ శాఖల మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి డిసెంబరు 28, 29 వ తేదీలలో మోమిన్ పేట బ్లాకులోని మోమిన్ పేట, కేశవరం, మోతుకుపల్లి, అల్వాడ్, ఎంకెపల్లి, ఎన్నారం, సోమారం, కోటపల్లి, ఇందోర్, ఉద్గాపూర్, పాల్పటపూర్, రోంపల్లి, బంటవరము, కొత్తపల్లి, రామాపూర్ గ్రామాలలో పర్యటించిన సందర్భములో గ్రామస్థులు రు 11,000 లను నిధికి విరాళముగా ఆయనకు సమర్పించారు. కోటపల్లిలో జరిగిన బహిరంగసభలో రు 1,600 లు రొక్కాన్ని, ఒకబంగారుఉంగరాన్ని ఆయనకు సమర్పించారు. బంటవరం గ్రామములో మంత్రి పూలహారాన్ని వేలం వేయగా బంటవరము పర్వంచు రు 1 011లకు తీసుకున్నారు.

నల్గొండ జిల్లాలో 1962 డిసెంబరు 19వ తేదీనుండి 25వ తేదీవరకు జాతీయ రక్షణనిధివారోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భముగా నిధికి విరాళాలుగా చెప్పుకోదగిన మొత్తాలను సేకరించడము జరిగింది. వివిధ పంచాయతీ సమితులు దిగువ విరాళాలు ఇచ్చాయి: పెద్దపూర రు 19,979, దేవరకొండ రు 18,816, మునుగోడు రు 17,540, నల్గొండ రు 18,828, నార్కెట్టుపల్లి రు 9,425, నాగారము రు 8,743, రామన్నపేట రు 10,640, మోత్కూరు రు 10,000, భోదాము రు 12,901, మిర్యాలగూడెము రు 9,009, చింతపల్లి రు 10,986, భోనగిరి రు 6,606, నల్గొండ మునిసిపాలిటీ రు 10,050, సూర్యాపేట మునిసిపాలిటీ రు 6,800.

నల్గొండజిల్లా చేనేత సహకార సంఘాల వితరణ

దేవరకొండలో జిల్లాకలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ నాకి నల్గొండజిల్లా యీక్రింది చేనేత సహకార సంఘాల పక్షమున రు 8,820లు రక్షణనిధికి శ్రీ మసురు నర్సయ్య జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శిద్వారా గతనెల 30న సమర్పింపబడినది.

భువనగిరి రక్షణ నిధి సేకరణ

భువనగిరి భారత్ టాకీసు మేనేజర్ గారు పౌర రక్షణనిధికిగాను గతనెల 30వ మ్యాట్నీషో (దుష్మన్ అను చలనచిత్రము) ప్రదర్శించి వచ్చిన ఆదాయము రు 180లు పౌర రక్షణ కమిటీ అధ్యక్షులగు శ్రీ పి. వెంకట నర్సయ్యగారికి సమర్పించిరి.

ఆటికొండలో

రైతుల తరఫున (తరి) ఎకరమునకు కుంచెడుధాన్యము పెంచుటకు నిర్ణయించుకోనయినది సేకరించిన ధాన్యము విలువ రు 581లు, ఇంకా రు 100లు వరకు సమకూర్చు ప్రయత్నము జరుగుచున్నది. గ్రామ వర్తక సంఘమునుండి రు 881లు, గాదిపద్మశాలీలు మేదవాండ్ల నుండి 41-50 గ్రామముల నుండి రు 80లు, గ్రామ కొల్లల నుండి రు 101లు, గ్రామ గౌడసంఘం నుండి రు 316లు ఈ ప్రకారము రు 1850-50లు సేకరించి సమితి ఘనపురములో జమచేయనయినది. పత్తేపురము గ్రామ పంచాయతి వారు అక్కడ నివసించే లంబాడీ ప్రజలతో రు 290లు సేకరించి సమితి ఘనపురములో జాబితాలు చేయనయినది.

నల్లగొండజిల్లా చేనేత ప్రాథమిక సహకార సంఘాలు

ప్రతినిధుల సమావేశం

నల్లగొండ, జనవరి 4

ఈనెల 6వ నల్లగొండ జిల్లా చేనేత ప్రాథమిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశము దేవరకొండ తాలూకా విజ్ఞాన భవన ఆవరణలో శ్రీ చిలువేరు సాంబయ్య, దేవరకొండ చేనేత సహకార సంఘ అధ్యక్షులవారి అధ్యక్షతలో జరిగి దిగువ తీర్మానములు చేయనైనది.

ప్రాథమిక చేనేతసహకార సంఘాలకు కేంద్ర బ్యాంకు ద్వారా ఎక్కువ బ్యాంకులూరు యిచ్చు అప్పు ప్రభుత్వ గ్యారంటి పై యివ్వబడుచున్నదికావున కేంద్ర బ్యాంకులు ఓవర్‌డ్యూ అయినప్పుడు, చేనేత సహకారసంఘాలకు యిచ్చు అప్పులు, ఎక్కువ బ్యాంకువారు, యిట్టి ఓవర్‌డ్యూను పాటించకుండా చేనేత సహకార సంఘాలకు నేరుగా అప్పులు మంజూరి చేయవలసినదిగా యీసభవారు కోరితీర్మానించనయినది.

ప్రాథమిక చేనేత సహకారసంఘాలకు కేంద్ర సహకార బ్యాంకులవారు క్యాష్ క్రెడిటు పద్ధతితో ఆర్. బి. ఐ. లోను యిచ్చుటకు అనుమతించారు. కాని ఎక్కువ బ్యాంకు వారు కేంద్ర బ్యాంకులకు చేనేత సహకార సంఘాల గూర్చి యిచ్చే అప్పుగూడా క్యాష్ క్రెడిటు పద్ధతిలో యివ్వవలసినదిగా కోరి తీర్మానించనయినది.

ఈజిల్లాలో కొన్ని ప్రాథమికచేనేత సహకార సంఘాలు సంతోషకరమైన వ్యవహారములు, సక్రమముగా కొనసాగించక సంఘాస్తిని దుర్వినియోగం కొనర్చుట, సంఘ సభ్యులు సరి కార్యకర్తలు అధికాధికంగా సంఘమునకు బాకీలు పడి యుండుట సంఘనిర్వాహకులు స్వార్థదృక్పథముతో సంఘముపై పెత్తనమును అనీతికర పద్ధతిలో చేతికి తీసుకొని సంఘములను చెడగొట్టుట సంభవించినది. యిట్టి సంఘములకు పునరుద్ధరించవలయునని సహకార శాఖవారు జిల్లా సహకార సంఘాల పక్షమున కొందరు అనుభవం గల సహకార నేతలతో కూడిన ఒక ఉప కమిటీని యేర్పరచుకొని వీరి సలహా సహకారములు పొందుట ఆవశ్యకమైయున్నది. కావున దీనిని వెంటనే డ్యూటికిస్థాయిగాడుపాటించి ఆచరణలో పెట్టవలసినదిగా యీ సభవారు తీర్మానించనయినది.

భువనగిరి కేంద్ర సహకారబ్యాంకు ఆధీనములో యున్న చేనేత సహకార సంఘములకు 1962-63 సంవత్సరంలో 500 జారీ అయిన అప్పులు గతసారి మాదిరిగనే యివ్వవలయునని మరియు నల్గొండ కేంద్ర సహకార బ్యాంకు ఆధీనములో యున్న చేనేత సహకార సంఘాలకు దిగువ ప్రకారం ఇచ్చుటకు కోరుచు తీర్మానించనయినది.

చండూరు రు 50,000, మునుగోడు రు. 40,00, గట్టుప్పల రు 20,000, వర్తపల్లి రు. 25,000, కట్టంగూర్ రు. 20,000, వల్లాల రు. 80,000, నారికల్ రు. 80,000, చేనరకొండ రు 40,000, గడియగౌరారం రు. 15,000, మిర్యాలగూడెము రు. 80,000.

ఆర్. బి. ఐ లోను 428-484 సంవత్సరము యీ క్రింది విధముగా సంఘాలకు ఉత్పత్తికొరకు, ఎంతేం అవసరమున్నది. కావున మంజూరిచేయవలసినదిగా కోరుచు తీర్మానించనయినది.

నల్లగొండ సహ. బ్యాంకు:- చండూరు రు. 1,00,000, మునుగోడు రు. 50,000, గట్టుప్పల రూ. 40,000, నేరడ. రు. 80,000, చర్లపల్లి రు. 10,000, కట్టంగూర్ రు. 80,000 వల్లాల రు. 85,000, నారికల్ రు. 85,000, దేవరకొండ రు. 1,00,000, గడియగౌరవరము రు. 80,000, మిర్యాలగూడెము రు. 6,000, హుజూర్‌నగర్ రు. 10,000, సూర్యాపేట రు. 20,000, గుండపల్లి రు 10,000.

భువనగిరి సహ. బ్యాంకు:- తోయలగూడెం రు. 7,000, పోచంపల్లి రు. 80,000, తిరుపురం రు. 1,00,000, ముత్తిపంపుల రు. 80,000, మోత్కూర్ రు. 25,000, భువనగిరి రు. 4,000, ఆలేరు రు. 40,000, రాజాపేట రు. 80 000, రఘునాథపురం రు. 50,000.

ఆర్థిక సహకారశాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి జనవరి 7వ తేదీన మధ్యాహ్నం నుండి విమానంలో హైదరాబాదుకు తిరిగివస్తారు.

సింగరేణి బొగ్గుగనుల విస్తరణ

మూడవ ప్రణాళికా కాలంలో ఉత్పత్తిని 6 మిలియన్లకు పెంచనిశ్చయం

హైదరాబాద్, జనవరి 4

ఇప్పుడు దాదాపు పాలీవా మూడు మిలియన్ టన్నులుగల సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి మూడవ ప్రణాళికా కాలంలో రెండింతలు అనగా 6.1 మిలియన్ టన్నులు చేయబడుతుంది.

ఈ గనుల విస్తరణ పథకాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రు. 5.63 కోట్లను వచ్చే సంవత్సరం రు. 6.81 కోట్లను మిగతా రెండు సంవత్సరాల కాలంలో రు. 14 కోట్లను ఇవ్వగలదు. ఈ విధంగా కేంద్రం మూడవ ప్రణాళికా కాలంలో మొత్తం రు. 26.38 కోట్ల సింగరేణి గనులకు ఇస్తుంది

ఈ గనులకై తెప్పించే యంత్రాలకు లైసెన్సు ఈనాడే ఇవ్వబడింది. కేంద్రం ఇచ్చే రు. 25.69 కోట్లలో విదేశీ మారక ద్రవ్యం రు. 11.8 కోట్లు ఉంటుంది, దీనిలో రు. 2.3 కోట్లు 18 వేల కిలోవాట్ల ధర్మల్ విద్యుత్ యంత్రానిది. రెండు బాయిలర్లు రెండు టర్బయిన్లకు ఈవరకే విదేశీ మారక ద్రవ్యం సమకూర్చబడింది.

ఈ కంపెనీ చెల్లించవలసిన మూలధనాన్ని రు. 8 కోట్లనుండి రు. 4 కోట్లకు ప్రభుత్వం పెంచగలదు. ఇది క్రమంగా ముప్పుందు రు. 9 కోట్లకు పెంచబడుతుంది. రాష్ట్రప్రభుత్వము ఈకంపెనీలో ఇప్పటివలెనే 60 శాతము షేర్ల కల్గి ఉంటుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వంగూడా అంగీకరించింది.

మద్రాస్‌కు రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక

నగరంలో మూడురోజుల మకాం

మద్రాస్, జనవరి 4

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం 10-30 నిముషాలకు విశాఖపట్టణంనుండి ఇక్కడికి వచ్చారు. వీరు మద్రాస్‌లో మూడు రోజులు మకాం చేస్తారు. రాష్ట్రపతి వెంట ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేశ్ గూడా ఇక్కడికి వచ్చారు.

విమానంనుండి దిగగానే రాష్ట్రపతికి మద్రాస్ గవర్నర్ విష్ణురాం మేహదీ ముఖ్యమంత్రి కామరాజ్ స్వాగతం చెప్పారు.

జాతీయ రక్షణ నిధి బంగారం సేకరణ

వార్ధాని తహసీల్‌లో ఉద్యమం

వార్ధాని, జన 4

ఈ నెల 6వ తేదీనుండి జాతీయ రక్షణ నిధికి బంగారాన్ని సేకరించేందుకు వార్ధానితహసీల్‌లో "బంగారు విరాళ వారం" జరుపబడుతుంది.

గ్రామానికి నాల్గుకులాల బంగారం చొప్పున నాల్గు వందల గ్రామాలలో బంగారం సేకరించుటకు నిర్ణయం జరిగింది. ఇంతకన్నా ఎక్కువ బంగారాన్ని సేకరించడంలో అగ్రగణ్యంగా ఉండే గ్రామానికి ఒక వెండి షీల్డు బహూకరించబడుతుంది. ఎక్కువ బంగారాన్ని సేకరించినందుకు ఒక సర్పంచ్‌కు ఒక ఉపాధ్యాయునికి గూడా బంగారుపతకాలు ఇవ్వబడుతవి.

టార్చిలైట్లు బంగాళాల వాడకం

హైదరాబాదు, జన 4

మోటారిస్టులు, భారత ఆటోమోబైలు అసోసియేషన్ ఫెడరేషన్‌కు చెందిన సభ్యులు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పి.డబ్ల్యుడి. బంగాళాలలోనూ, రెస్టు హౌసులలోనూ ఎట్టి అనుమతి లేకుండానే 18 గంటల వరకు విడిది చేయవచ్చు. ఐతే యీ సందర్భంలో తమసభ్యత్వ కార్డులను చూపాల్సి ఉంటుంది. 18 గంటలకుమించి ఎక్కువ కాలం వాటిలో ఉండదల్చినవారు అర్హతగల అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంది.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎం. బలరామరెడ్డి, కేంద్ర,ఆహార, వ్యవసాయశాఖల మంత్రిలో చర్చలు జరిపే నిమిత్తము జనవరి 8 వ తేదీ రాత్రి 8-05 గం. లకు హైదరాబాదు నుంచి న్యూఢిల్లీ వెళ్తారు. జనవరి 9వ తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు అమర్నాడు ఉద్గిరి వెళ్ళి అదేరోజు రాత్రి గవర్నరుగారి విందుకు హాజరవుతారు జనవర

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులను శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
RINGOZONE
RINGWORM OINTMENT
జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

6 వ సంయుక్త వారం!
విజయగోపాల్ ప్రొడక్షన్స్:
చిట్టి తమ్ముడు
దర్శకత్వం: తిలక్
సంగీతం: పెండ్యాల.
తా: కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం.
గెస్టు ఆర్టిస్టులు: అగ్గయ్య, దేవిక.
దిల్‌షాద్ మనోహర్
హైదరాబాద్. నికంద్రాబాద్.
ఆటలు: 2-00, 7-30, 10-30.
8వ వారం: మార్కండేయ- వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి:
సంగీతమును ఆనందించుతారు.
నృత్యములు తన్మయులను చేయును.
విజయకోటి వీరుడు
(తెలుగు)
తారాగణము:- తెమినిగణేశన్, పద్మిని.
కమల్ టాకీస్
(చాదర్ఘాట్, హైదరాబాద్)
ఆటల వేళలు: 2-00, 7-30, 10-45.

8 వ సంయుక్త వారం!
మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:
సన్ ఆఫ్ ఇండియా
టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం
పాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 7-30, 10-30.
2 వ వారం: లిఖ్రీ- నాందేడ్.
—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారం!
సారథి స్టూడియోస్:
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ.
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30
—నవయుగ.

18 వ సంయుక్త వారం!
విశాల్ ప్రొడక్షన్స్ వారి:
మదనకామరాజు కథ (తెలుగు)
తా: కాంతారావు, రాజశ్రీ, అమరాధ, రాజబాల.
విజయలక్ష్మి రామేశ్వర్
అమీర్‌పేట మిర్జాలగూడ
ఆటలు: 2-30, 7-30 10-30.
2 వ వారం: తిరంచాజ్- కరీంనగర్
11-1-69 శశిమహల్.. రాయ్‌చూర్
—పూర్ణాపిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం
ప్రతి కుటుంబం తప్పక చూడవలసిన చిత్రం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్తసంబంధం
(తెలుగు)
దర్శకుడు: వి. మధుసూదనరావు. సంగీతం: ఘంటసాల
రాహత్-ముషీరాబాద్ సెలెక్టు-బోలారం
ఆటలు: 2-00, 7-30, 10-30.
—ఈనిండియా విడుదల

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

జనవరి 6 ఆదివారం

